విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, నవంబరు 2025

నగళ్ళపాడు నామినేషన్లు ఎలా

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని నగళ్ళపాడు పాలడైరి సొసైటీకి ఖాళీ ఏర్పడ్డ రెండు డైరెక్టర్ల స్థానానికి శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ జరగవలసి ఉంది.అయితే స్థానిక కేంద్రం వద్దకు ఉదయం నుంచి నిర్ణీత సమయం మద్యాహ్నం 2 గంటల వరకు సంబంధిత ఎన్నికల అధికారి రాకపోవడంతో ఎలాంటి నామినేషన్ జరగలేదు. సంబంధిత అధికారి సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటు లోకి రాలేదు. ప్రస్తుతం నగళ్ళపాడు పాల డైరీ డైరెక్టర్ల నామినేషన్ ప్రక్రియ ఎలా అన్న సందిగ్ధం నెలకొంది. వాయిదా పద్దాయా లేక ఇంతటితో నిలిపేస్తారా అన్న విషయం తెలియాల్సి ఉంది.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న కాటసాని దంపతులు

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కాటసాని జయమ్మ దంప తులు శుక్ర వారం శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రదాయ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కాటసాని రామిరెడ్డి మాట్లా డుతూ బనగాన పల్లె నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, శ్రేయోభిలాషలతో వర్ధిల్లాలని స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారని తెలిపారు.

నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: ఉయ్యాలవాడ మండలంలోని అల్లూరు మాయలూరు, తుడుమలదిన్నె, కాకరవాడ, పుచ్చకాయలపల్లె, కొండ పల్లే, ఇంజెడు, ఆర్.జమ్మలదిన్నే, పెద్దమ్మనూరు, బోడెమ్మనూరు, ఆర్.పాంపల్లి, నర్సిపల్లె, హరివరం పడిగెపాడు, ఉయ్యాలవాడ రూపనగుడి తదితర గ్రామాలకు. శనివారం నాడు విద్యుత్తు నిలిపివే స్తున్నట్లు ఏఈ గాజుల హుస్సేన్ బాష తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 132 కెవి సబ్ స్టేషన్ నందు 32 కెవి ఫీడరు మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్కు అంతరాయం ఉంటుందని. ఆయన అన్నారు అలాగే వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేస్ కరెంటు ఉదయం 3 గంటల నుండి 9 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 19 బేస్ బాల్ క్రీడలకు గురురాజా స్కూల్ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: 69వ రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ అండర్ 19 బేస్ బాల్ క్రీడలకు గురురాజా స్కూల్ క్రీడాకారులు ఎంపికైనట్లు విద్యాసంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఉమ్మడి జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో గత నెల 24వ తేదీన నిర్వహించిన ఎస్జిఎఫ్ అండర్ 19 జిల్లాస్థాయి బేస్ బాల్ ఎంపిక పోటీలలో కరిముల్లా, కృప అత్యంత ప్రతిభ కన బరిచి రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో షేక్షావలి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులు ఈనెల 15 నుంచి 17 వరకు వైసీపీ కడప జిల్లా పులివెందల రైల్వే కోడూరులో జరగబోయే 69వ రాష్ట్రస్థాయి బెస్ బాల్ పోటీలకు జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనం విడుదల

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ముస్లిం మైనారిటీల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు, మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీసుకున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా ఇమామ్‌లు, మౌజన్‌లకు 12 నెలల గౌరవ వేతనం రూ. 90 కోట్ల నిధులను విడుదల చేసినందుకు జిల్లా ఇమాముల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా ఇమాముల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనారిటీ వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని నిరూపించారని, రూ.90 కోట్ల నిధుల విడుదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇమామ్‌లు, మౌజన్‌ల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫీజ్ అంజద్ భాష సిద్ధికి, ముఫ్తీ మహమ్మద్ రఫీ, ఇమాములు మత పెద్దలు, ఆలిములు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు వినూత్న శిక్ష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగంగా మద్యం తాగి న్యూసెన్స్‌కు కారణమైన 13 మందికి స్థానిక కోర్టు వినూత్న శిక్ష విధించింది. జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్ ఓపెన్ డ్రింకింగ్ కేసులో మద్యపానం నేరమని తెలిపే ప్లే కార్డులను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఆర్టీసీ బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు తిరగాలని తీర్పు ఇచ్చారు. తీర్పు ప్రకారం కానిస్టేబుల్ రఫీ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదన్నారు.

జనగణలో కులగన చేపట్టాలి

- 18న జరిగే ఆందోళనలను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం కోసం దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ జనగణలో కులగన చేపట్టాలని కోరుతూ నవంబర్ 18న సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, చేతివృత్తుదారుల జిల్లా కార్యదర్శి రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరిపోతు న్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతుం దని, అణిచివేత, అంటరానితనం, కుల, మత, విపక్షత, హింస పెట్రేగిపోతున్నా యని, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. అందుకై ఈనెల 18న సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వాదులందరూ మద్దతివ్వాలని పిలుపునిచ్చారు.

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: బాల బాలికలపై ప్రతిరోజు జరుగుతున్న దాడులు హత్యలపై ప్రభుత్వాలు కఠిన చట్టాలు అమలు చేయాలని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు అన్నారు. బాలల దినోత్సవం సంద ర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం సెయింట్ లూక్స్ అందుల పాఠశాలలో బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా నాగరాముడు మాట్లాడుతూ పేదరి కంతో అల్లాడుతున్న బాల, బాలి కల కుటుంబ పోషణ కోసం నేడు జరుగుతు న్న అంతర్ యుద్ధంలో బాల, బాలికలు వివిధ రూపాల్లో కార్మికులుగా మారుతు న్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించి వారి హక్కులను పరిరక్షిం చాలని డిమాండ్ చేశారు. బాల్య వివాహాలను అరికట్టి, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఏఐవైఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ధనుం జయ్, అంజి శరత్, శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సేవలో యర్రగుంట్ల రైతు సేవా సహకార బ్యాంక్

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని యర్ర గుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలోని యర్రగుంట్ల రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ బ్రాంచి రైతుల సేవలో తరిస్తున్నట్లు బ్రాంచ్ మేనేజర్ కోట మధు అన్నారు. సహకార వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సొసైటీ బ్యాంక్ ఆవరణంలో సహకార జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ కోట మధు మాట్లాడుతూ రైతులు చిరు వ్యాపారులు ఉద్యోగులు నిరుద్యోగుల అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి యర్రగుంట్ల రైతు సేవా సహకార సంఘం ఎంతగానో తోడ్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ తపప్పీ, శ్రీరాములు, మెంబర్ శీలం రామ మోహన్, పూల హుస్సేన్ బాష ఉద్యోగులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కోటి దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక బందోబస్తు

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైల దేవస్థానం వారు శ్రీశైలంలో మొట్ట మొదటిసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్తీకమాసం కోటి దీపోత్సవం దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ సునీల్ శరన్ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ రామాంజనేయ నాయక్, శ్రీశైలం వన్ టౌన్ సిఐ ప్రసాదరావు బందోబస్తు సిబ్బందికి సూచనలు ఇచ్చారు, భక్తులు పోలీసులకు సహకరిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కోటి దీపోత్సవాన్ని నిర్వహించుకొని, స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని సీఐ ప్రసాదరావు తెలిపారు.

నూతన రెవెన్యూ కమిటీకి సన్మానం

విశాలాంధ్ర- కొత్తపల్లి: రెవెన్యూ నూతన కమిటీని తహసిల్దార్ ఉమారాణి ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ అసోసియేషన్ డివిజనల్ అధ్యక్షులుగా పెద్ద న్న, వైస్ ప్రెసిడెంట్‌గా కె.అరుణ ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది అన్నారు. మా కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్లు ఎంపిక రావడం అదృష్టం అన్నారు. ప్రతి అధికారి సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. అనంతరం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు వారిని ఘనంగా సన్మానించారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో కలశాల ప్రతిష్ట

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని మెట్టుపల్లి రోడ్డులో సుద్ద కొండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆల యంలో కళాశాల ప్రతిష, ద్వారపాలకుల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం శని వారం నిర్వహించనున్నట్లు గురు స్వాములు వెంకట రమణ నాయక్, టైలర్ సుబ్బయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శనివారము గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, మాలికపురుత్తమ్మ, ఆలయాలకు కలశాల ప్రతిష్ట, ద్వార పాలకుల ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని అన్నారు. సాయంకాలం అయ్యప్ప స్వామి పదునెట్టంబడి పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం రోజున పట్టణ వాసులకు అయ్యప్ప స్వామి వనభోజనా కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. కావున భక్తులు ఆలయ పూజా కార్యక్రమాలలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు తీసుకొని అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు పొందగలరని అన్నారు. శ్రీధర్మశాస్త్ర ఆలయ కమిటీ సభ్యులు కొవ్వూరి మద్దయ్య, మద్దిలేటి గౌడ్, వెంకటేష్ గౌడ్, గుడిపాటి రామకృష్ణ, ఆకుల వెంకటయ్య, రంగస్వామి గౌడ్, మేకల శ్రీనివాసులు, ఈడిగ సూరి, సద్దల రమణ, నీరు కట్టు శ్రీను పాల్గొన్నారు.

చర్చి అభివృద్ధి కోసం రూ.75 వేల అందజేత

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామం లో గల సిఎస్ఐ చర్చి అభివృద్ధికి మౌలిక వసతులకు సంబం ధించి బోయలకుంట్ల గ్రామం పంచాయతీ సర్పంచ్ జింకల నాగన్న, బోయలకుంట్ల సహకార సంఘ సొసైటీ మాజీ చైర్మన్ జింకల శివలింగంలు రూ.75 వేల రూపాయలు విరాళంగా నగదు అందజేశారు. చర్చి కాపరులు చర్చి సంఘ సభ్యులు సర్పంచ్ జింకల నాగన్న దృష్టికి చర్చి యొక్క అభివృద్ధి మౌలిక వసతుల కల్పన కోసం సమస్యను తీసుకువెళ్లడంతో జింకల నాగన్న స్పందించినట్లు ఎస్సీ కాలనీ ప్రజలు పేర్కొన్నారు. డిసెంబర్ నెల స్టార్ట్ అయ్యిందంటే క్రిస్టియన్ సోదర సోదరీమణులకు అత్యంత పెద్ద పండుగ అయినటువంటి క్రిస్మస్ వస్తుందని క్రీస్తు జననం సందర్భంగా పండుగను ఘనంగా జరుపుకుంటారని ఈ నేపథ్యంలో క్రిస్మస్ నాటికి చర్చి నూతన హంగులతో ఏర్పాటు కావాలన్న సదుద్దేశంతో జింకల నాగన్న పెద్ద మనసు చేసుకొని రూ.75 వేలు అందజేసి నట్లు సంఘ సభ్యులు తెలియజేశారు. జింకల నాగన్న మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు గ్రామ ప్రజల భక్తి విశ్వాసాలకు సైతం ప్రాధాన్య తనిస్తూ ప్రార్థన మందిరాలకు ఆలయాలకు తన వంతు బాధ్యతగా సహాయం చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రము ఖులు ఎస్సీ కాలనీ సంఘ పెద్దలు సిఎస్ఐ చర్చి సంఘ కాపరులు పాల్గొన్నారు.

అరికట్ల సుంకిరెడ్డి మృతి బాధాకరం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండలంలోని భీమునిపాడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు అరికట్ల సుంకిరెడ్డి ఆకస్మిక మృతి తనను ఎంతో బాధించిందని బనగానపల్లె మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. శు క్రవారం భీమునిపాడులో అరికట్ల చిన్న సుంకిరెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లా డుతూ కడప సెంట్రల్ జైల్‌లో జీవిత ఖైదీగా ఉన్న సుంకిరెడ్డి కారా గారంలో గుండెపోటుకు గురై మృతి చెందారన్న వార్త తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. అరికట్ల సుంకి రెడ్డి తనకు వ్యక్తిగ తంగా ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటు ంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన సమగ్ర శిక్ష అభియాన్ ఏడీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: మండలం లోని కోట కందు కూరు గ్రామం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయాన్ని సమగ్ర శిక్ష అభి యాన్ ఏడి సంధ్యారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. హాజరు పట్టితో పాటు వివిధ రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీలతో మాట్లాడి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అకాడమిక్స్ పైన శ్రద్ధ చూపమని మంచి ఫలితాలు తీసుకొని రావాలని సూచించారు. అనం తరం విద్యార్థినీలతో కలిసి ఆమె భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. జిసిడిఓ సువర్చల, ప్రిన్సిపాల్ సుందర కవిత తదితరులు ఉన్నారు.

స్వామిత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: ప్రజలు స్వామిత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు, గ్రామ సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కాపుర పల్లె గ్రామంలో శుక్రవారం అధికారులు గ్రామ సభ నిర్వహించి స్వామిత్వ పత్రాలను ఇంటి యాజమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో బాలాంజనేయులు మాట్లాడుతూ ఇంటి యాజమానులు తమ ఇంటికి సంబంధించిన కొలతలను సరి చూసుకోవాలని ఏమైనా తప్పులు జరిగి ఉంటే వెంటనే తమకు తెలియపరచాలన్నారు. అనంతరం ఇంటికి సంబంధించిన పత్రాలను ఇంటి యజమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, అంకిరెడ్డి, భాష గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ముసాయిదా జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర - గడివేముల: మండల కేంద్రమైన గడివేములలోని రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శిం చామని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 31494 ఎకరాలకు 11722 రైతులకు పంట నమోదయిందన్నారు. ఈ పంట నమోదు ఖరీఫ్ 2025ను రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ కలిసి జాయింట్ అజమాసుషి ద్వారా చేశామన్నారు. ఈ జాబితాలో ఈ పంట నమోదు లో ఏదైనా తప్పులు ఉంటే ఈనెల 17వ తేదీలోగా రైతులు అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాల న్నారు. పంట నమోదు ద్వారానే పంట నష్టపరిహారము ఇన్పుట్ సబ్సిడీ పంట కొనుగోలు పంట బీమా వంటి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు. జాబితా నందు మీ పంట, విస్తీర్ణం సరిచూసుకొని రైతులు తప్పకుండా వేలిముతుల ద్వారా ఈకేవైసి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, వీఆర్వో వెంకట కృష్ణుడు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విజయ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో మెలకువలు పాటించండి

విశాలాంధ్ర - వెలుగోడు: రైతుసేవా కేంద్రంలో ఈ పంట నమోదు రైతుల జాబితా సామజిక తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు నిర్వహించారు. వ్యవసాయ అధికారిణి స్వాతి ఆధ్వర్యంలో అయన రైతులతో మాట్లాడుతూ వ్యవసాయంలో సమ తుల ఎరువుల వినియోగాన్ని, సూక్ష్మ పోషకాల వినయోగంను, పచ్చిరొట్ట ఎరువుల వాడకం చేపట్టాలన్నారు.

శాంతిరాం ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

విశాలాంధ్ర - పాణ్యం: మండల పరిధిలోగల శాంతి రాం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో బి.ఫార్మసీ, ఫార్మ్ డి.కోర్సుల అకాడమిక్ ఇయర్ 2025-26కు సంబంధించిన ఓరియెంటేషన్ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చే సిన నంద్యాల డ్రగ్స్ ఇన్స్పెక్టర్ హనుమన్న నూత నంగా చేరిన విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఫార్మసీ రంగంలో విద్యార్థులకు ఉన్న విస్తృతమైన ఉద్యోగావకాశాలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అందుబాటులో ఉన్న కెరీర్ మార్గాలు గురించి ఆయన విపులంగా వివరించారు.విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణ, కృషి, నైతిక విలువలు ఎంత ముఖ్యమో వివరిం చారు. అతిథి హాజరైన డాక్టర్ డి.వి.అశోక్ కుమార్, ఆర్జిఎమ్, శాంతిరాం గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ మాట్లాడుతూ ఏపీలో అత్యుత్తమ ఫార్మసీ విద్య అందించే సంస్థల్లో శాంతిరాం కాలేజ్ ఒకటన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో నాణ్యమైన విద్యే ప్రధాన బలం అని, తమ పిల్లలను ఇంత విశిష్టమైన సంస్థలో చేరుస్తుండటంపై తల్లిదండ్రులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మధుసూదన చెట్టి విద్యార్థులు సంస్థలో అత్యధిక అర్హతలతో కూడిన అధ్యాపక బృందం, ఆధునిక ప్రయోగశాలలు, విస్తృతమైన శాస్త్రీయ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తు విజయం కోసం కళాశాల తరుపున తల్లిదండ్రులకు తగిన భరోసా ఇచ్చారు.విద్యార్థుల అకడమిక్, వ్యక్తిత్వ అభివృద్ధి కోసం కళాశాల అన్ని విధాలా కట్టుబడి ఉందన్నారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు బాధ్యతతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: విద్యార్థుల భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో హెచ్ఎంలు, ఎంఇఓలతో కలిసి పదవ తరగతి ఫలితాలు, విద్యార్థుల హాజరు, పాఠశాల పరి శుభ్రత, మధ్యాహ్న భోజన పథకం, అపార్ ఐడి తది తర అంశాలపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ ప్రేమనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల విద్య, ప్రవర్తన, పరిశుభ్రత, సామాజిక నైపుణ్యాల పెంపుదల తదితర అభివృద్ధి కార్యక్రమా లన్నీ ఉపాధ్యా యుల శ్రద్ధతోనే సాధ్యమవుతా యన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు నమోదు చేయ డం అత్యంత ముఖ్యమని సూచించారు. రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్య క్రమం లక్ష్యం ప్రతీ పాఠ శాలను పరిశుభ్రమైన ప్రదే శంగా మారుస్తూ పిల్లల్లో పరిశుభ్రత అలవాటు పెంచాలని కలెక్టర్ వివరిం చారు. డిసెంబర్ 5వ తేది నాటికి సిలబస్ పూర్తిచేసి, తర్వాత రివిజన్ పరీక్షలు నిర్వహించాలన్నారు.

జిల్లాను రాష్ట్రంలో టాప్ స్థానం దక్కేలా కృషి చేయాలన్నారు. డీఈఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ఉన్నత స్థానంలో నిలవాలని, విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాల మెరుగుదలపై దృష్టిసారించాలన్నారు.

అరటిని అడిగే వారేరి

- నేల చూపు చూస్తున్న ధరలు
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: అరటి ధరల పతనంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అరటి కోతకొస్తున్న దశలో ధర నేల చూపు చూస్తుండడంతో రైతన్నలు కలవర పడుతున్నారు. మార్కెట్లో డిమాండ్ లేక వ్యాపారులు కనీసం తోటల వైపు చూడడం లేదని దీంతో చేతికొస్తున్న అరటిని ఎలా అమ్ముకోవాలో దిక్కుతోచడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటకు కనీసం మద్దతు ధర కూడా లేకపోవడంతో నష్టాలు తప్పడం లేదు. మండలంలోని మదనంతపురం, కోరుమాన్ పల్లి, చింతలాయపల్లి గ్రామాలలో ఎక్కువగా, మరికొన్ని గ్రామాలలో అక్కడక్కడ రైతన్నలు అరటిని సాగు చేశారు. పంట సాగుకు ఎకరాకు లక్షన్నర నుండి రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుంది. మొదటి సంవత్సరం పంటకు ఎకరాకు 20 నుండి 25 టన్నుల వరకు అరటి దిగుబడి వస్తుంది. అరటి టన్ను కనీసం రు 15వేల పైగా అమ్ముడు పోతేనే రైతన్నలకు అంతో ఇంతో గిట్టుబాటు అవుతుంది. ఢిల్లీ వ్యాపారులు వస్తే తప్ప ధర పెరిగే పరిస్థితి కనిపించడం లేదు. దాదాపు 50 రోజుల నుండి అరటి ధర నేల చూపు చూస్తూ ఉండడంతో ఎప్పుడు ధర పెరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

అర్చకుల సమస్యలపై పోరాడుదాం

విశాలాంధ్ర-పాణ్యం : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆది శైవ అర్చకుల సమస్యలపై ఐకమ త్యంతో కలిసికట్టుగా పోరాడదామని నంద్యాల జిల్లా ఆది శైవ బ్రాహ్మణ అర్చక సంఘం అధ్య క్షుడు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని ఎస్.కొత్తూరు గ్రామంలో శుక్రవారం ఆది శైవ బ్రాహ్మణ పదవ కార్తిక వనభోజన సమారాధనకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదిశైవ బ్రాహ్మణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిశైవ బ్రాహ్మణ అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు కంపమల్ల సుబ్బ సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అర్చకులపై దాడులు జరుగు తున్నాయని, ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, దాడులకు పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించి, వారికి రక్షణ కల్పించాలన్నారు. అర్చకుడు దేవాలయానికి క్షేత్ర పాలకుడిగా సేవ చేస్తున్నా,అర్చకులకు సకాలంలో వేతనాలు అందడం లేదన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు కంపమల్ల నాగపుల్లయ్య శర్మ, వారి ధర్మపత్ని సావిత్రమ్మ, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సీతారామ శర్మ, కంఠం నందీ శ్వరయ్య, అనిల్ కుమార్, కృష్ణ కిషోర్, జనార్దన్ శర్మ,మహేశ్వర శర్మ, సుబ్బ రాయశర్మ, వెంకట సుబ్బయ్య శర్మ,ఆరుద్ర శర్మ, సుబ్బయ్య స్వామి, శరభయ్య స్వామి, కిట్టయ్య స్వామి, సీఐ మంజు నాథరెడ్డి, ఆది శైవ తదితరులు పాల్గొన్నారు.

S.A.R.M COLLEGE OF EDUCATION, ALLAGADDA
B.Ed. Spot and Management Seats
ADMISSIONS 2025-2026
Spot admissions date : 15-11-2025
Under 'B' Category 25%, No. of Seats : 12
Under 'A' Category (Left over of category 'A' admissions)
Qualifications : Graduate B.A., B.Com., B.Sc, B.Tech
For OC Category 50% Marks
B.C., S.C., S.T- 40% of Degree Marks
Fees : As Prescribed by the Govt of A.P.
PRINCIPAL
Contact No's : 9440761686, 9490005027

సీఆర్ భవన్‌లో మొక్కలు నాటిన ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: సీఆర్ భవన్‌లో సీపీఐ రాష్ట్రకార్యదర్శి జీ ఈశ్వరయ్య, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీనియర్ నాయకులు పి.రామ చంద్రయ్యలు శుక్రవారం మొక్కలు నాటారు. జిల్లా కార్య దర్శి బి.గిడ్డయ్య, సహాయ కార్యదర్శులు ఎస్.ము నెప్ప, ఎన్.లెనిన్‌బాబు, సీపీఐ నగర కార్యదర్శి పీ రామ కృష్ణా రెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, గిడ్డమ్మ, ఎస్.శ్రావణి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, విరూపాక్షి, నాయకులు వీరేష్, మహేష్ తదితరులు ఉన్నారు. అనంతరం ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.కొండప్ప,ఐజేయూ నాయ కులు కె.నాగ రాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇ.నాగరాజు, కె.శ్రీనివాసులుగౌడ్‌లు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు పుస్తకం బహుమతిగా అందచేశారు.

భవన క్రమబద్ధీకరణకు సదవకాశం : కమిషనర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని కర్నూలు నగర పరిధిలో పౌర పాట్లకు తావులేకుండా సమ న్వయంతో సమర్థ వంతంగా అమలుపరచాలని నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు ప్రజల నుండి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. కమిషనర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీపీఎస్, ఎల్‌ఆర్‌యస్ పథకాలను నిర్మాణదారులు వినియోగించు కునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ కట్టడాలు, అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 23 నాటికి ఎల్‌ఆర్‌ఎస్, మార్చి చివరి వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బిపిఎస్ పథకానికి 120 రోజుల్లోగా డబ్ల్యూ డబ్ల్యు డబ్ల్యు డాట్ బిపిఎస్ డాట్ గవర్నమెంట్ ఇన్ ద్వారా లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్ల ద్వారా దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. జనవరి 1ం 1986 నుండి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు జరిగిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ బీపిఎస్ పథకం వర్తిస్తుందన్నారు. 60 గజాల్లోపు (జీం1) నివాస భవనాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలకు పీనలైజేషన్ రుసుముల్లో 25శాతం రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50శాతం రాయితీ ఉంటుందని వివరించారు. ఇందుకు యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్లు అవసరమని చెప్పారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల విషయంలో బిల్టప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, లైసెన్స్ కలిగిన స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ వై.వి.రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన కల్వర్ట్

విశాలాంధ్ర - హొళగుంద: మూగమనగుంది క్రాస్ వద్ద భారీ వర్షానికి కల్వర్టు గోడ, కల్వర్టు పైపులు కూలిపోయి ప్రమాద కరంగ మారాయి. రోజు వందలాది వాహ నాలు, ఆర్టీసీ బస్సులు, ఎద్దుల బండ్లు ప్రమాదం కల్వర్టును దాటుకుని వెళు తున్నాయి. కూలిన కల్వర్టు చోట ఎలాంటి భద్రతా చర్యలు అధికారులు చేపట్టక పోవడంతో ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు ది క్కు అని అధికారులను ప్రజలు ప్రశ్ని ంచారు. వర్షానికి కల్వర్టు గోడ కూలిపోవడమే కాక పైపులు దూరంగా వంకలో పడి ఏళ్లు గడుస్తున్న అధికారులు ఇప్పటి వరకు నిర్మించలేకపోయారని ప్రజలు ఆరోపించారు. రోడ్డు కొంత భాగాన దెబ్బతినిందని, కల్వర్టు ప్రమాదంగా మారడంతో రోడ్డుపై వెళ్లాలంటే భయంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. సంబంధిత అధికారులు చర్య లు వెంటనే కొత్త కల్వర్టు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఏఈ సాయి సురేష్ మాట్లాడుతూ కొత్త కన్వర్ట్ నిర్మాణానికి ప్రతిపాదనను పంపించామని నిధులువచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అన్నారు.

మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో పని చేసి మరణించిన 13 మంది పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు 13 మంది ఉపాధి లేక, బతుకు బారమై జీవిస్తున్నారని, ఆ కుటుంబ సభ్యులకు తక్షణమే మున్సిపల్‌లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ శు క్రవారం రోజున మున్సిపల్ చైర్మన్ కు ఏఐటీయూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులను కలుపుకుని వినతిపత్రాన్ని ఏఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మా గురుడు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్,అఖిల భారత రైతు కూలి సంఘం, జిల్లా అధ్యక్షులు రాజు, మున్సిపల్ కార్మికుల నాయ కులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్ మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు ఆశాజ్యోతి సుమాంజలి ఆగారమ్మ, రాజారావ, మునిసిపల్ కార్మికులు భీముడు, చిన్న ఈరన్న, ఉరుకుందు సమర్పించారు.

ఆదోని అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శిరీష

విశాలాంధ్ర -ఆదోని: ఆదోని మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా శిరీష శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతపురం కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న శిరీష పదోన్నతి పై ఆదోని మున్సిపాలిటీకి రావడం జరిగింది. 2011లో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం పొంది ప్రొద్దుటూర్, నగిరి, ఎర్రగుంట్ల, కమలాపురం మున్సిపాలిటీలో పని చేయడం జరిగిందని, పదోన్నతిపై అనంతపురం నుండి ఆదోనికి రావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిపిఎస్ స్కీం జీవో విడుదల చేయడం జరిగిందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బిపిఎస్ స్కీం పూర్తి వివరాల కోసం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ఉపాధి కూలీలు, పొదుపు సంఘాలలోని నిరక్ష రాస్యులను అక్షరా స్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ ప్రభావతి దేవి సూచించారు. శుక్ర వారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నందు సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యసన, అవగాహనపై మండల స్థాయి వాలంటీరీ టీచర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యతను పెంచేందుకు ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. మండలంలో మొత్తం 8300 మంది నిరక్షరాస్యులు ఉన్నారని తెలిపారు. మొదటి విడత కింద 1500 మందిని ఎంచుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపీఓ ప్రతాప్, సూపర్ వైజర్ ఎమిలయ్య, పెద్దకడబూరు ఏపీఓ చంద్రశేఖర్, ఈసి ఖాదర్ బాష, వాలంటీర్లు పాల్గొన్నారు.

మనమిత్రను, ఐవీఆర్ఎస్ కాల్స్ ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: ఐవీఆర్ఎస్ కాల్స్, మనమిత్రను ప్రజలు ఉపయోగించుకోవాలని మండల డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంఘాల గ్రామంలో సచివాలయ సిబ్బంది గ్రామంలో ఇళ్ల వద్దకు వెళ్లి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ మనమిత్రను గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో సచివాలయ సిబ్బంది పని తీరుపై, గ్రామ అభివృద్ధిపై ప్రజలు ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా, మనమిత్ర వాట్సాప్ సేవలను ఉపయోగించుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఆ గ్రామ సర్పంచ్ హనుమంతు, ఆ గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు మహాబలిజ వనభోజనం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నగర బలిజ సంఘం ఆధ్వర్యంలో పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనుక విజ్ఞాన పీఠం స్కూలులో ఈ నెల 16న ఉదయం 10 గంటల నుండి బలిజ వనభోజన మహోత్సవం జరుగుతుందని అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, రవి కుమార్‌లు అన్నారు. పరిశ్రమలశాఖ మంత్రి టిజి భరత్, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర కాపు జెఎసి ఛైర్మన్ చందు జనార్ధన్, జనసేన రాష్ట్ర ఐటి విభాగం కోఆర్డి నేటర్ కోటేష్ బాబు అతిథులుగా హాజరు కానున్నారని అన్నారు. నగరం నలుమూలల నుండి ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉంద న్నారు. తులసి, ఉసిరి, గోమాత పూజలు, సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యాజిక్ షో, ఆటపాటల పోటీలు, కుల ప్రముఖుల ఫోటో గ్యాలరీ, ఇటీవల ఉద్యోగాలకు ఎంపికైన టీచర్లకు, విశిష్ట పుర స్కార గ్రహీతలకు, సమాజ సేవకులకు, దాతలకు సత్కారాలు, షడ్ర సోపేతమైన భోజనాలు, హాజరైన వారికి ఉచిత బహుమతి ఏర్పాటు చేసి నట్లు వారు తెలిపారు. కర్నూలు నగరం, జిల్లా బలిజ వారు పెద్ద సంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-సి.బెళగల్: వాహనదారులు రోడ్డు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సి బెలగల్ ఎస్సై వేణుగోపాలరాజు అన్నారు. శుక్రవారం ఆయన రోడ్డుపై వెళ్లే వాహనాలను తనికి నిర్వ హించి లైసెన్సు, యూనిఫారం, వెహికల్ ఇన్సూరెన్స్ తదితరు రికా ర్డులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లుపై నిబం ధనలు కచ్చితంగా పాటించాలని అలా పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటూ జరిమానా విధిస్తామని ఆయన అన్నారు. మోటార్ సైకిళు నడిపేవారు లైసెన్స్‌తో పాటు హెల్మెట్‌ను తప్పక ధరించాలన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించడం మన అందరి భాధ్యత

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తు పదార్థాలు వ్యసనం పర్యవసానాలు, సైబర్ క్రైమ్ అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సెట్కూరు సీఈఓ డాక్టర్.వేణుగోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ వలన మన దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 1.4 లక్షల మంది మరణిస్తున్నారని, మన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలలో డ్రగ్స్ వాడకం ఒకటని, పెరుగుతున్న ఆధునిక జీవన శైలి, ఒత్తిడితో చాలా మంది యువత డ్రగ్స్ వాడకానికి బానిసలవుతున్నారని తెలియ చేశారు. డ్రగ్స్ ఉపయోగం వల్ల యువత మరియు సమాజం మీద పడుతున్న దుష్ఫలితాలను వివరించి డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను సమాజం మొత్తం వివేచనతో పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శశి కుమార్, పాండు రంగ, సెట్కూరు సిబ్బంది కళా నిధీష్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం హక్కుదారులకు న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ఇంటి స్థలం వివాదంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి స్థలం హక్కుదారులకు న్యాయం చేస్తామని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో ఇంటి స్థలం వివాదం విషయంలో విచారణకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులతో, గ్రామ విఆర్ఓతో స్థలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థలం విషయమై ఎవరు గొడవపడాల్సిన అవసరం లేదని, ఎవరైతే హక్కుదారులుగా ఉంటారో వారికి న్యాయం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వచ్చి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. కాన్ఫరెన్స్ అయిపోయిన తర్వాత రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ రెవిన్యూ కి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే రికార్డు ఆధారంగా హక్కుదారులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో చిన్నపాటి సమస్యలకు గొడవలు చోటు చేసుకోకుండా వీలైనంత వరకు పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మనోహర్, వీఆర్వో నాగరత్నమ్మ, గ్రామ సచివాలయం సిబ్బంది, పోలీసులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఘనంగా 72వ సహకార వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌లో 72వ సహకార వారోత్సవాలు శుక్రవారం ఆరంభ వేడుకలు విశిష్టంగా, వైభవంగా జరి గాయి. చైర్మన్ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి నాయకత్వంలో బ్యాంక్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మాచాని సోమప్ప చిత్రపటానికి పూజా కార్య క్రమం నిర్వహించి, వారి సహకార సేవలను స్మరించుకున్నారు. తరువాత సహకార వారోత్సవాల జెండా ఆవిష్కరణ చేస్తూ, సహకారం అంటే అభివృద్ధి, ప్రజల శక్తి అని చైర్మన్ పేర్కొన్నారు. సహకార ఉద్యమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ధృడమైన ఆధారం అని ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా చెప్పారు. డైరెక్టర్లు, సీఈవో, బ్యాంకు సిబ్బంది కలిసి ఎమ్మిగనూరు ప్రజల్లో సహకార భావనను మరింత విస్తరించేందుకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమం మొత్తం ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సంకల్పబలాన్ని, ప్రజా సేవ పట్ల నిబద్ధతను ప్రతిబింబించింది.

ఘనంగా సహకార పరపతి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రం లోని స్థానిక సొసైటీ ఆవరణలో సహకార పరపతి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం సొసైటీ అధ్యక్షులు మీసేవ ఆంజనే యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సహకార జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సొసైటీ ప్రభుత్వం నుంచి వచ్చే ఎరువులు, విత్తనాలను రాయితీలకు అందజేస్తుందని తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలు అందిస్తూ అండగా నిలుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసీ సాధికార సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సొసైటీ సభ్యులు ఎంజీ నరసన్న, సిబ్బంది నారాయణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

క్షుద్ర పూజల కలకలం

విశాలాంధ్ర -ఆలూరు : ఆలూరు సివిల్ సప్లయ్ గోదాములో మరొకసారి క్షుద్ర పూజల కలకలం నెల కొంది. శుక్రవారం ఉదయం గోదాము తెరచిన హమ లీలు అక్కడ విచిత్ర దృశ్యం గమనించి దిగ్భ్రాంతికి గురయ్యారు. గోదాము లోపల టెంకాయ, నిమ్మ కాయ, పసుపు, కుంకుమ, ఇంకా ఎర్ర బట్టతో తయారు చేసిన చిన్న బొమ్మను ఎవరో ఉంచి వెళ్లినట్లు గుర్తించారు. ఈ దృశ్యం చూసిన వెంటనే హమాలీలు భయంతో బయటకు పరు గులు తీశారు. గోదా ములో ఇలాంటి ఘటన ఇది మూడోసారి జరగడం అని అక్కడ పనిచేసే హమాలీలు, అధికారులు తీవ్ర ఆందోళనకు దారి తీసింది. గతంలో రెండు సార్లు ఇదే రీతిలో క్షుద్ర పూజలు చేసినారని, ఈసారి మరింత విచిత్రంగా క్షుద్ర పూజలు చేసినట్లు వారు తెలిపారు. హమలీలు వెంటనే ఆ వస్తువులను బయటకు తీసి కాల్చివేశారు. ప్రతి రోజూ ఉదయం వచ్చి పని చేయాలి. ఇలా వస్తువులు కనిపిస్తే భయమేస్తోంది. ఎవరు ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదు అని హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు. గోదాములో సీసీ కెమెరాలు లేనందున రాత్రిపూట ఎవరు ప్రవేశిస్తున్నారో గుర్తించడం కష్టమవుతోంది. అధికారులు సెక్యూరిటీను పెంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని హమలీలు డిమాండ్ చేస్తున్నారు.

కనకవీడులో స్థలాన్ని పరిశీలించిన డీఎల్పీవో

విశాలాంధ్ర - నందవరం: మండల పరిధిలోని కనక వీడు గ్రామంలో నెలకొన్న స్థల సమస్యను డిఎల్పిఓ తిమ్మక్క పరిశీలించారు. శుక్రవారం ఐవీ ఆర్ఎస్ కాల్స్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సూచన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ంలో ఎప్పటికప్పుడు వీధులను శుభ్రం చేయాలనీ, తడి, పొడి చెత్తలను వేరు చేసి చెత్త సంపద కేంద్రానికి తరలించాలన్నారు. అలాగే గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రజలకు అందు బాటులో ఉండాలని, ఐవిఆర్ఎస్‌పై అవగాహ కల్పించారు. బీరప్ప దేవాలయం ఎదురు వున్న స్థలం చాలా రోజులుగా వివాదంలో ఉందని, త్వరలోనే పరిష్కారం అవు తుందని తెలిపారు. నది కైరవాడి గ్రామంలో స్వామిత్వ సర్వేకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, ఇంటి కొలతలకు సంబం ధించిన నోటీసులను గ్రామస్తులకు అందించారు. పెద్దకొత్తిలి గ్రామంలో త్రాగునీటి పైపులైన్ మరియు చిన్న కొత్తిలిలో సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నాగలదిన్నె సచివాలయమును సందర్శించి, సచివాలయ ఉద్యోగులకు పథకాల అమలు గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ సందీప్, పంచాయతీ కార్యదర్శి రామారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వోల్ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు : ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా ఈవీ, వోల్ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత, సవా హామీని అందించేలా రూపొం దించబడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగా చార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్ధ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4 లక్షల కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. వోల్ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్‌లు ఉన్నాయన్నారు. వోల్ ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని ప్రధాన రహ దారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్‌లను ప్రారంభించడానికి టాటా ఈవీతో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల రాజధానులను అనుసంధానిస్తూ, టాటా.ఈవీ ఈ మార్గంలో రెండు మెగాచార్జర్లను ప్రారంభించింద న్నారు. టాటా ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్, బీచుపల్లి, టాటా ఈవీ వోల్ట్రాన్ మెగాచార్జర్, అనంతపురం ఈ చార్జింగ్ కేంద్రాలు హైదరాబాద్, బెంగళూరు జాతీయ రహదారిలో సుమారు 170 కిమీ, 340 కిమీ దూరాల వద్ద ఏర్పాటు చేయబ డ్డాయని, ప్రతి స్టేషన్‌లో ఆరు అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

చెరువు కట్టపై చెత్తతో ఇబ్బందులు

విశాలాంధ్ర -ఆలూరు : ఆలూరు చెరువు కట్టు పాత బస్టాండ్ సమీపన సంతుకు వెళ్లే రహదారిలో పరిస్థితి అధ్వా న్నంగా మారింది. ప్రతి రోజు చికెన్ వ్యర్థాలు, కుళ్లిన కూరగాయలు, మురికి చెత్త పడేయడంతో దుర్వాసన వ్యాపించి దోమలు, ఈగలు, పందులు, కుక్కలు పెచ్చరిల్లుతున్నాయి. ఈ మార్గంలో ప్రతీ రోజు వందల మంది ప్రజలు, విద్యార్థులు ప్రయాణిస్తుండటంతో రోగాలకు గురవుతు న్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు కాలనీవాసులు మాట్లాడుతూ 55 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు సగం వద్దే ఆగిపోవడం, రోడ్డుపై ముల్లకంపలు పిచ్చి మొక్కలు పెరగడంతో విష పాములు, కీటకాలు వస్తున్నాయని చెప్పారు. పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు విమర్శిస్తూ, వెంటనే చెత్త వేయకుండా చర్యలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ప్రభుత్వ భూములను, స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ విద్యాసాగర్ అన్నారు. ఈ మేరకు నన్నూరు గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు నన్నూరులో వారధి సమీపంలో ఉన్న ఆక్రమణ గురైన స్థలాన్ని మండల సర్వేయర్ హద్దులను గుర్తించి స్వాధీనం చేసుకో వడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీ తలారి విజేయుడు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.షంషుద్దీన్ పార్టీ నాయకులు వడ్ల బాష, సచివాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న ముళ్ళ కంచె తొలగింపు

విశాలాంధ్ర - హొళగుంద : హెన్నూరు కొట్టాలలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఏపుగా పెరిగిన ముళ్ళ కంపలను, పిచ్చి మొక్కలను విద్యుత్ లైన్ మెన్ షణ్ముఖ ఆధ్వర్యంలో శుక్రవారం తొలగించారు. విద్యుత్ ట్రాన్ఫార్మర్ చుట్టూ ముళ్ల కంపలు చెట్లు, పిచ్చి మొక్కలు పెద్దగా పెరిగిపోవడంతో ఏదైనా అంతరాయం ఏర్పడితే విద్యుత్ మరమ్మతు చేయాలంటే కష్టంగా ఉండేది. విద్యుత్ లైన్మెన్ షణ్ముఖ కార్మికులతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్ళ కంప చెట్లను తొలగించి కాల్చి వేయడంతో పరిశుభ్రంగా మారింది. మూడు గ్రామా లకు సరఫరా చేసే మంచినీటి బోరుపై లైన్లు గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ మరమ్మతు చేశారు. ప్రజలకు సక్రమంగా త్రాగునీరు అందిస్తున్నామని పారిశుద్ధ సిబ్బంది ద్వారా చెత్తను తొలగిస్తామన్నారు.

విద్యుధాఘాతంతో రైతు మృతి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి విద్యు ధాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన బోయ పెండెకంటి రామకృష్ణ (50) తన పంట పొలానికి విద్యుత్ మోటారు స్విచ్ఆన్ చేయ యడానికి వెళ్లి షార్ట్ సర్క్యూట్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాండని మృతునికి భార్య సావిత్రమ్మ, ముగ్గురు పిల్లలు సంతానం ముగ్గురుకి వివాహమైందని, విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి రెవిన్యూ, పోలీస్ సిబ్బంది చేరుకొని విచారణ చేపట్టారని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తునట్లు పోలీస్‌లు తెలిపారు.

ఇంచార్జీ సహకారంతో రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర - పెద్ద కడబూరు : మండల పరిధిలోని చిన్న తుంబళం గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి, సీనియర్ నాయ కులు బసలదొడ్డి సహ కారంతో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప అధ్వర్యంలో సొంత నిధులతో జేసీబితో రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. రైతులకు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్డును మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కాలువ గడ్డ నరసింహులు, మండల కార్యదర్శి పూజారి ఈరన్న, నాయకులు చెవుల హనుమంతు, మదిరి చంద్ర, కురువ నాగప్ప, కురువ నాగరాజు, చాకలి వెంకటేష్, గుండాలి పెద్ద వీరేష్, రసూల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృపా సాగర్‌లి చావుకు కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కృపా సాగర్‌లి చావుకు కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, సంఘ విద్రోహశక్తులు దేవసహాయం, కదిరికోట ఆదేన్న, ఆనంద్ చైతన్యలను అరెస్టు చేయకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్నలు అన్నారు. శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మిగనూరులో కృపా సాగర్ అనే దళిత యువకుడు ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగిందని, సంఘ విద్రోహశక్తులైన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఓ మహిళను అడ్డుపెట్టుకొని రూ.30 లక్షలు కాజేశారంటూ మృతుడు కృపా సాగర్ సెల్ఫ్ వీడియోలో ఆవేదన వ్యక్తం చేయడం తన మనసు చలింపజేసిందన్నారు. ఈ ఘటన పైన ఎమ్మిగనూరులో ఉండే దళిత సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, మానవ హక్కుల సంఘాలు, బీసీ సంఘాలు, కమ్యూ నిస్టులు, ప్రతి ఒక్కరు స్పందించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు బాల అకాడమీ పాఠశాల, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సంయుక్తంగా బాల అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యురాలు డాక్టర్ నాగమణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల మహిళా వైద్య విభాగం కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజలు పాల్గొని ప్రసంగించారు. బాల అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బాలల సృజనాత్మక శక్తులను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులపై ఉందని గుర్తు చేశారు. బాలలు గొప్ప జీవిత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన కోసం పట్టుదలతో, అంకితభావంతో, సమయపాలన పాటిస్తూ, నిరంతర కృషి చేసి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కేఎంసీ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరపాలక సంస్థ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక డివిఆర్ హోటల్లో కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక న్యాయ నిర్ణేతలు నలుగురు న్యాయవాదుల ఆధ్వర్యంలో ఎం.మనోహర్ రెడ్డి ప్యానెల్, గొల్ల రాముడు పానెల్‌కు మధ్య ఓటింగ్ జరిగింది. నగరపాలక సంస్థలో సుమారు 150 మంది వర్క్ ఆర్డర్స్ పొందిన కాంట్రాక్టర్లు ఉండగా, 107 మంది కాంట్రాక్టర్లు ఓటింగ్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో ఎం మనోహర్ రెడ్డికి 64 ఓట్లు, గొల్ల రాముడు కు 42 ఓట్లు పోలయ్యాయని, ఒక ఓటు చెల్లలేదని న్యాయ నిర్ణేతలు తెలిపారు. 22 ఓట్ల ఆధిక్యంతో ఎం.మనోహర్ రెడ్డి విజయం సాధించి అధ్యక్షునిగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. కాంట్రాక్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్ణయం మేరకు అధ్యక్ష పదవి పోటీలో నిలిచి ఓడిపోయిన గొల్ల రాముడిని జనరల్ సెక్రెటరీగా న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా యెంద రవి, గౌరవ సలహాదారునిగా శివారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు ఎం. మనోహర్ రెడ్డి తెలిపారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని రెండు రోజుల్లో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. గతంలో అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం చేసుకోవడం,చేతులెత్తి ఆమోదం తెలపడం ద్వారా జరిగేదని తెలిపారు. పదేళ్ల తర్వాత ఎన్నికలు నిర్వహించి ఓటింగ్ ద్వారా అధ్యక్షుడిని ఎన్నుకోవడం గర్వంగా ఉందన్నారు. గెలుపు, ఓటమి ప్రధానం కాదని, కాంట్రాక్టర్లు అంత ఒక కుటుంబమని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం సమిష్టితో పనిచేస్తుందన్నారు. జనరల్ సెక్రెటరీ గొల్ల రాముడు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల సంక్షేమం కోసం కలిసిమెలిసి పనిచేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్లు శ్రీనివాసరెడ్డి, రంగస్వామి, శేఖర్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ కె.చంద్ర శేఖరరెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఇంచార్జీ ఆర్ఇ శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయం, నంద్యాల నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా వయోజన విద్య డిడి కె. చంద్రశేఖరరెడ్డి వారోత్సవాల తొలిరోజు బాలల దినోత్సవ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి, కానాల వాసి, శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన అష్టదిగ్గజ కవులలో ఒకరైన కవి సూరన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ బాలల విద్యకు బలమైన పునాదులు వేశారని, నేటి బాలలే రేపటి పౌరులనే ఆర్యోక్తిని అనుసరించి దేశ భావి పౌరులుగా మాతృభూమిని కాపాడుతూ, భారతావనికి ఉజ్వల భవిష్యత్తును నిర్మించాల్సిన బాధ్యత బాలలపై ఉందన్నారు. శ్రీధర్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేద్దామని, గ్రంథాలయ సంస్థ అధికారులకు, ఉద్యోగులకు పాఠకులకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు టి.ఓంకారప్ప, నరేంద్రనాథ్ శర్మ, శ్రీనివాసులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, బాషా పాల్గొన్నారు.

నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు ఏవి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : విచారణ జరిగే నెలలు గడుస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై ఎలాంటి చర్య తీసుకోవడం లేదని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్, ఖాజా, కృష్ణ, అఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లపై డీఈవో శామ్యూల్ పాల్ విచారణ జరిపి నెలలు గడుస్తున్న వాటి పైన ఎలాంటి చర్య లేదని వారు మండిపడ్డారు అదేవిధంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ సీట్లు తెప్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు వసూలు చేస్తున్నటువంటి ఈ కోచింగ్ సెంటర్లు ఎందుకు సిజ్ చేయడం లేదని, అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించట్లేదు మేము విద్యార్థి సంఘాలుగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కూడా ఎందుకు పట్టించుకోవడంలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని ఆ కోచింగ్ సెంటర్లను సీజ్ చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని కోరుతున్నాము. లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు.

ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రామదాసు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవుకు మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హరిప్రసాద్ హాజరయ్యారు. భారత మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము గ్రంథాలయ అధికారి రామదాసు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 15వ తేదీన పుస్తక ప్రదర్శన, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళి, 17వ తేదీన స్వాతంత్ర సమరయోధుల గురించి ప్రసంగం, 18వ తేదీన స్వాతంత్ర ఉద్యమంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు, 19వ తేదీన మహిళా దినోత్సవం, మహిళా సాధికారత పై చర్చ, 20వ తేదీన అక్షరాస్యత దినోత్సవం, గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగుస్తాయని అన్నారు. ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు విజయ కుమారి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మిడుతూరు: స్థానిక గ్రంథాలయ భవనంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం లైబ్రేరియన్ పరిమళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలకు ఎంపీడీవో దశరథ రామయ్య, తహ సిల్దార్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై దేశ మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దశరథ రామయ్య మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి గ్రంథాలయాలు జ్ఞానాన్ని, సృజనాత్మకతను, విజ్ఞానంపై అవగాహన కల్పిస్తాయని అన్నారు. తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇవి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తాయని, నైతిక విలువలను పెంపొందిస్తాయని చెప్పారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళ లబ్దిదారుల ఎంపికకు అనుమతి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఇల్లులేని పేదలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - 2 గ్రామీణ పథకం కింద రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ఇల్లులేని పేదలను గుర్తించేందుకు కేంద్రం గృహ నిర్మాణ శాఖ చేపట్టిన ఈ సర్వే గడువు దేశవ్యాప్తంగా రెండు నెలల క్రితమే ముగిసినది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో 5 లక్షల మంది పైగా పేదలు ఇళ్ళు లేకుండా ఉన్నారని గుర్తించి ముఖ్యమంత్రికి ఇటీవల నివేదించారు. దీనిపై స్పందించినా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే కేంద్రానికి లేఖ రాసారు. దీంతో తాజాగా కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ లో సర్వే కు ప్రత్యేక అవకాశం కల్పించింది. నవంబర్ 30 వరకు గడువు ఇవ్వడం జరిగిందని. ఆత్మకూరు మండల పరిధి గ్రామాల లబ్దిదారులు ఈ సదవకాశమును వినియోగించుకోవాలని అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్, అత్మకూరు వారు అన్నారు. కనుక ఆసక్తిగల లబ్దిదారులు గ్రామ సచివాలయం లేదా అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ కార్యాలయం, ఆత్మకూరు నందు సంప్రదిన్చాగాలరని ఏఈ ఉమా మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

నిత్య చైతన్య దీప్తి గ్రంథాలయం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 58 వ గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఇందిరా శాంతి ప్రారంభించారు. గ్రంథాలయోద్యమానికి కృషి చేసిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు, మాడపాటి హనుమంత రావు, అయ్యంకి వెంకరమణయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరి నాగభూషణం, సురవరం ప్రతాపరెడ్డి తదితరుల ప్రముఖుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా. ఎం.ఇందిరా శాంతి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని,గ్రంథ పఠనం వ్యక్తి సమగ్ర వికాసానికి సోపానం అన్నారు. గ్రంథాలయ విభాగాధిపతి మార్కండేయాచారి మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో సుమారు ముప్పై వేలకు పైగా గ్రంథాలున్నాయని, అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథాలతో పాటు ప్రముఖుల జీవితచరిత్రలు, అరుదైన పుస్తకాలు సైతం ఉన్నాయని, విద్యార్థులు ఉప యోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీకో ఆర్డినేటర్ డా. ఫక్రున్నీసా బేగం, అధ్యాపకులు డా.కె.జి.మల్లికార్జున, జి.శ్రీనివాస్, శశికళ, డా.జాఫరున్నిసా, మెహర్ జహాన్, డా.నాగన్న, మీనాక్షి, డా.రోషన్న, రమణా రెడ్డి, సిప్పి ఐజాక్, డా.మస్తానీ, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శైలజ అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శైలజ బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు సమాజంలో జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. నేటి బాలలే రేపటి పౌరులని జవహర్ లాల్ నెహ్రూ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. ప్యానల్ అడ్వకేట్లు షాహినా బేగం, మోహన్, సీనియర్ న్యాయవాదులు రమాదేవి, సుబ్బారెడ్డి, జూనియర్ న్యాయవాదులు గణేష్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర- కొత్తపల్లి : ప్రతి గ్రామంలో ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు హరిత నాగమణి ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న సచివాలయాల వద్ద అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని సచివాలయాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వము అన్ని అంగన్వాడి స్కూల్ వచ్చే పిల్లలందరికీ తల్లికి వందనం అందించాలని తెలిపారు. యూనిఫాం షూస్ ఇవ్వాలని, ప్రీస్కూల్ మెటీరియల్ ఇవ్వాలని తెలిపారు. ప్రీస్కూల్ మెనూ చార్జెస్ పెంచాలని, అంగన్వాడీ కార్యకర్తల పైన తీవ్ర మానసిక ఒత్తికి గురి చేస్తున్న యాపుల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు సమయం కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అన్ని సచివాలయాల్లో లబ్ధిదారులతో కలిసి అంగన్వాడీ కార్యకర్తలు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నానమ్మ, అంకమ్మ, ప్రభావతి, లక్ష్మీదేవి, సునీత, శిరీష, విజయ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -హొళగుంద: ఆదోని బీరప్ప దేవాలయంలో 16న జరిగే కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల మాదాసి మాదారి కురువ సంఘం గౌరవాధ్యక్షులు కాలింగ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. హొళగుందలో శుక్రవారం అయిన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలోని మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు, కురువ కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. నూతనంగా డీఎస్సీలో ఎంపికైన కురువ ఉపాధ్యాయులను సన్మానిస్తామన్నారు. సమావేశంలో సర్పంచ్ సుధాకర్, కురువ సంఘం నాయకులు పెద్దహేట మల్లయ్య, గాదిలింగ, ముద్దటమాది గాదిలింగ, శ్రీను పాల్గొన్నారు

ఘనంగా 72వ సహకార వారోత్సవాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ రైతు సేవా సహకార సంఘం సొసైటీలో సహకార వారోత్సవాలు సొసైటీ సీఈవో మహబూబ్ బేగ్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి సహకార జెండాను ఆవిష్కరించి సొసైటీ సేవలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, మరియు దీర్ఘకాలిక రుణాలను తీసుకొని వ్యవసాయ అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సొసైటీ కార్యాలయం ఆవరణలో డైరెక్టర్‌తో కలిసి కొండమడుగుల శ్రీనివాసరెడ్డి అఖిలభారత సహకార జెండాను ఎగురవేశారు. రైతులు సంఘ సభ్యులు వ్యాపారుల అభివృద్ధి కోసం సొసైటీ అహర్నిశలు కృషి చేస్తున్నదని అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో శిరివెళ్ల సొసైటీ ప్రగతి పథంలో నడుస్తున్నట్లు చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సుర శ్రీనివాసులు మధుసూదన్, నాగులయ్య హుస్సేన్ బాష సంఘా సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్యులకు వైద్యసేవల బలోపేతం కోసం కృషి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: భారతదేశంలో సామాన్యులకు ఆధునిక వైద్య సేవలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం పార్లమెంట్ హౌస్ లో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో భారత దేశంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, నివారణ, నిర్ధారణ, చికిత్స నిర్వహణ అనే అంశంపై సమావేశం జరిగిందన్నారు. దేశంలో పెరుగుతున్న మూత్రపిండ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ గురించి, దేశంలో వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు అందుబాటు వైద్య సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని సమావేశంలో తీర్మానించామని ఎంపీ చెప్పారు.

దూదేకుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విశాలాంధ్ర - హొళగుంద: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూదేకుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నారని మాజీ దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు ఎన్నో నామినేటెడ్ పదవులు ఇచ్చి గుర్తింపు ఇచ్చారని కొనియాడారు. రాజా నగర్ కాలనీలో శుక్రవారం గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, దూదేకుల సంఘం నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు గుమ్మనూరు శ్రీనివాసులకు. గుమ్మనూరు నారాయణకు దూదేకుల సంఘం నాయకులు పూలమాలలకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మసీదు ముత్తావలి మెదలు హుస్సేన్ పీరా బడేసాబ్, దూదేకులం సీనియర్ నాయకుడు పీరన్న, సబ్బేని, దూదేకులం మండల అధ్యక్షులు టీపి సాయి భేష్ సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో బూత్ మెంబర్ టీ.పి.సాయి భేష్. ఖాదర్ బాష, ముద్దుక, అరికెరి సర్పంచ్ నాగరాజ్, ముసనపల్లి సర్పంచ్ సోమ, మరి స్వామి, తుంబల బీడు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: గ్రంథాలయాలు సరస్వతి నిల యాలని గ్రంథాల శాఖ అధికారిని ఎన్.స్రవంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మాజీ ప్రధానమంత్రి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని ఎన్ స్రవంతి మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించు కోవాలన్నారు. గ్రంథాలయ ఆవశ్యకతను, దేశ నాయకులు గురించి విద్యార్థులకు వివరించారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ఆయిల్ ఫామ్ సాగుతో రైతు సంపాదన స్థాయిని పెంచి అధిక లాభాలు పొందవచ్చని ఉద్యాన అధికారి దస్తగిరి తెలియజేసారు. శుక్రవారం మండలంలోని ముత్యాల పాడు, కలుగోట్లపల్లె, చింతలచెరువు, చిన్నవంగలి, పెద్దవంగలి, శెట్టి వీడు గ్రామాలలో ఆయిల్ ఫామ్ తోటలను ఆయన పరిశీలించి జరిగిందన్నారు. రైతులకు వారి ఆయిల్ ఫామ్ తోటలు పరిశీలించి వాటి యాజమాన్యం మరియు అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది 31 హెక్టారులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు32 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకుంటే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎకరాకు రూ.4200, అంతర పంటలకు రూ.4200 అంతర కృషికి ఇవ్వడం జరుగుతుందన్నారు. నవభారత్ కంపెనీ ఏరియా కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, కంపెనీ ఫీల్డ్ కోఆర్డినేటర్స్ కాశి, గణేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూ భావితరాలకు ఆదర్శం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: భారతదేశానికి మొదట మొదటి ప్రధాన మంత్రిగా సేవలందించిన చాచా నెహ్రూ భావితరాలకు ఆదర్శప్రాయుడని గ్రంథాలయ అధికారి తిమ్మారెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగి నాగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నాగయ్య బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి గురించి బాలలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు గ్రామ గ్రంథాలయ పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు టి .మద్దిలేటి, శాఖా గ్రంథాలయం అటెండర్ భేల్తాజరు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: భారతదేశ స్వాతంత్రం తర్వాత, నవభారతానికి పునాదివేసిన మొదటి ప్రధాని చాచా జవహర్లాల్ నెహ్రూ 136 వ జయంతి వేడుకలు సందర్భంగా బాలల దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ, ఆర్ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పలు ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేరు వేరు ప్రాంతాల్లో విడివిడిగా నాయకులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, మాజీ కౌన్సిలర్ దిలీప్ డోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, యువజన అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్,పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వీరచంద్ర యాదవ్, గిడ్డ రెడ్డి, శ్రీనివాసులు, నిర్మల,మహేశ్వరి మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసి జైలు జీవితాన్ని అనుభవించారని గుర్తు చేశారు. దేశంలో ఉన్న అత్యంత పేదవాడిని దృష్టిలో ఉంచుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఉచిత వైద్యం,ఉచిత విద్య,ఉపాధి కోసం ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ పాల్గొని రోగులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఏర్పాటై నాలుగు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా 150 మంది రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు డాక్టర్ చౌట గంగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ సుజాత, డాక్టర్ రాజ్యలక్ష్మి లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు నిచ్చెనమెట్ల రామయ్య, వంకదార శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - కోడుమూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.రామచంద్రుడు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన ఉపాధ్యాయినీ- ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బందితో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన భారత దేశానికి ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని ఆయన సేవలను కొనియాడారు. బాలల పట్ల అపారమైన ప్రేమ కలిగిన వ్యక్తి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన మహానేత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరమ్మ,అనితకుమారి, ప్రసన్నజ్యోతి, సాజిదా, వీరుపాక్షమ్మ, రత్ననాయక్, ఉస్మాన్, నవీన్ పాటి, యల్లయ్య, వీర ప్రసాద్ పాఠశాల సిబ్బంది గాజుల కృష్ణమోహన్,కుమార్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.